**అజిత్ 'పట్టుదల' మూవీ ట్రైలర్ రిలీజ్**

అజిత్, త్రిష జంటగా మగిళ్ తిరుమేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'పట్టుదల'. తమిళంలో ఇది విడా ముయార్చి పేరిట రూపుదిద్దుకుంటోంది. కాగా, ఈ హైఓల్టేజ్ యాక్షన్ మూవీ నుంచి నేడు ట్రైలర్ విడుదల చేశారు. హాలీవుడ్ స్థాయి యాక్షన్ సన్నివేశాలతో పట్టుదల చిత్రాన్ని తెరకెక్కించారన్నది ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది.


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


**విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం శుభవార్త...**

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తారంటూ జరుగుతున్న ప్రచారానికి కేంద్రం చెక్ పెట్టింది. నేడు విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నష్టాల్లో ఉన్న ఉక్కు పరిశ్రమను మళ్లీ నిలబెట్టేందుకు రూ.11,500 కోట్లతో భారీ ఉద్దీపన ప్యాకేజీకి ఆమోదం తెలిపింది

సూర్యాపేట | శుక్రవారం | 17-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 335 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

• ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త



● వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి

●2026 జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త వేతనాలు

న్యూఢిల్లీ,జనవరి16,(నిజం చెపుతాం) ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈరోజు జరిగిన కేబినెట్ సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్లకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి వస్తాయి. త్వరలో కొత్త కమిషన్ కు చైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించనున్నారు.మరోవైపు, శ్రీహరికోటలోని షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది.

- కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలిసి బృందం

- అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ శాఖ వెంటనే అనుమతులు మంజూరు చేయాలి

- కాలుష్యాన్ని నియంత్రించాలన్నదే మా లక్ష్యం

ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్




2

# అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు చేయాలి

• తెలంగాణలో నిలిచిన 161 ప్రాజెక్టులు

న్యూఢిల్లీ,జనవరి16,(నిజం చెపుతాం) ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పలువురు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. గురువారం ఢిల్లీలోని ఇందిరా పర్యావరణ్ భవన్ ముఖ్యమంత్రి రేవంత్. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను నివేదించారు. తెలంగాణలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ శాఖ వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్క విజ్ఞప్తి చేశారు. కేంద్ర అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా 161 ప్రాజెక్టులు నిలిచిపోయాయని వివరించారు. 38 ప్రాజెక్టులకు వన్యప్రాణి సంరక్షణ చట్టాల పరమైన అనుమతులు పెండింగ్లో ఉన్నాయని, తక్షణం అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ ప్రాజెక్టుల్లో అత్యధికం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నాయని కేంద్ర మంత్రికి తెలియజేశారు. అనుమతులు రాకపోవడంతో జాతీయ రహదారులు, ఏజెన్సీ ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం, పీఎంజిఎస్వై, పొరుగు రాష్ట్రాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు నిలిచిపోయాయని సీఎం రేవంత్ తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల మంజూరు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంట మంత్రులు కొండా సురేఖ గారు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.



2

## నిలకడగా సైఫ్ ఆరోగ్యం...

ఔటాఫ్ డేంజరని తెలిపిన వైద్యులు

న్యూఢిల్లీ,జనవరి16,(నిజం చెపుతాం) బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రమాదం తప్పినట్టేనని వైద్యులు ప్రకటించారు. కత్తిపోట్ల కారణంగా సైఫ్ వెన్నెముకకు గాయం అయిందని లీలావతి ఆసుపత్రి వైద్యుడు ఒకరు తెలపారు. మెడపైనా కత్తి గాయం అయిందని వివరించారు. సైఫ్ వీపు భాగంలో ఇరుక్కుపోయిన కత్తి మొనను బయటకు తీసినట్లు సమాచారం. కాగా, సైఫ్ ప్రస్తుతం కోలుకుంటున్నారని, ఆయన ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు వివరించారు.

## 7 గంటల పాటు ప్రశ్నల వర్షం

ముగిసిన కేటీఆర్ విచారణ...

● ఈ-కార్ రేసులో ముగిసిన ఈడీ విచారణ

● రూ. 45 కోట్లు పౌండ్లుగా మార్చి పంపడంపై ఈడీ ప్రశ్నలు

●ండో సీజన్ లో ఏస్ నెక్స్ట్ తప్పుకోవడంపై కూడా ప్రశ్నల వర్షం

2

విచారణ మధ్యలో కేటీఆర్ కు లంచ్ బ్రేక్ ఇచ్చిన ఈడీ అధికారులు... భోజన విరామం అనంతరం కేటీఆర్ ను మరింత లోతుగా ప్రశ్నించినట్టు సమాచారం. కారు రేసు నిర్వహణలో విదేశీ కంపెనీకి కేబినెట్ అనుమతి కూడా లేకుండానే రూ. 45 కోట్లు బ్రిటన్ పౌండ్ల రూపంలో చెల్లించడంపై కేటీఆర్ ను అధికారులు ప్రశ్నించారు. నగదు బదిలీపై ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేసు రెండో సీజన్ కు సంబంధించి హెచ్ఎండీఏను ఎందుకు పార్ట్ నర్ గా చేశారని ప్రశ్నించారు. తొలి సీజన్ లో ఉన్న ఏస్ నెక్స్ట్ ఎందుకు తప్పుకుందని అడిగారు.



హైదరాబాద్,జనవరి16,(నిజం చెపుతాం) ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు ఈడీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఉదయం 10.30 గంటలకు ఈడీ కార్యాలయంలోకి కేటీఆర్ వెళ్లారు. ఏడు గంటలకు పైగా కేటీఆర్ ను ఈడీ అధికారులు విచారించారు.

## 18న అమిత్ షా ఏపీ పర్యటన

చంద్రబాబు నివాసంలో భేటీ



● ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లనున్న అమిత్ షా

● అమిత్ షాకు హైలెవెల్ డిన్నర్ ఏర్పాటు చేస్తున్న చంద్రబాబు

●19న దావోస్ కు బయల్దేరుతున్న చంద్రబాబు

2

## ఢిల్లీలోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్



● మోసపూరిత హామీలతో హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలకు వెళ్లి ఓడిపోయిందని వెల్లడి

● తెలంగాణలో విఫలమైన మాదిరే ఢిల్లీలోను హామీలు విఫలమవుతాయని జోస్యం

2

## అఫ్జల్‌గంజ్‌లో బీదర్ దొంగల ముఠా కాల్పుల కలకలం

● అఫ్జల్‌గంజ్‌లో పోలీసులను చూసి కాల్పులు జరిపిన దొంగలు

● దొంగలను వెంబడించి ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

2





## కృష్ణా జలాల పై ట్రైబ్యునల్ కీలక నిర్ణయం

●విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం వాదనలు వింటామన్న బ్రిజేష్ ట్రైబ్యునల్

● 811 టీఎంసీలలో రెండు రాష్ట్రాల వాటాను తేల్చడం ముఖ్యమని వెల్లడి

2

● ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామన్న బ్రిజేష్ ట్రైబ్యునల్

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ..



● 11 మంది నక్సల్స్ మృతి

● బీజాపూర్ జిల్లాలో కాల్పుల మోత

● గురువారం ఉదయం 9 గంటల నుంచి ఎదురుకాల్పులు

ఛత్తీస్ గఢ్,జనవరి16,(నిజం చెపుతాం) ఇటీవల కాలంలో ఛత్తీస్ గఢ్ లో వరుస ఎన్ కౌంటర్లతో నక్సల్స్ కు గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల ఘటనలో 11 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్ గఢ్-తెలంగాణ సరిహద్దు అటవీప్రాంతం కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా బారేడుబాక అటవీ ప్రాంతం వద్ద భద్రతా దళాలకు, నక్సల్స్ కు మధ్య కాల్పులు జరిగాయి. యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సంయుక్త భద్రతా దళాలకు మావోయిస్టులు తారసపడ్డారు. ఈ ఉదయం 9 గంటల నుంచి కాల్పులు జరుగుతున్నాయి. ఘటన స్థలం నుంచి పోలీసులు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

## ఏస్ నెక్స్ట్ జెన్‌కు ఏసీబీ నోటీసులు

● ఈ-రేస్ కేసులో తొలి ప్రమోటర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్

● ఈ నెల 18న విచారణకు హాజరు కావాలని ఆదేశం

● ఇప్పటికే కేటీఆర్ సహా పలువురిని విచారించిన ఏసీబీ

2





## చరిత్ర సృష్టించిన టీడీపీ...

● 1,00,52,598 సభ్యత్వాలు నమోదుచేసిన టీడీపీ

● 11 నియోజకవర్గాల్లో లక్ష సభ్యత్వాలు దాటిన వైనం

● 105 నియోజకవర్గాల్లో 50 వేలకు పైగా సభ్యత్వాలు

2



## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు



● ఆ 10 మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్

● స్పీకర్ చర్యలు తీసుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్న బీఆర్ఎస్

● నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని విజ్ఞప్తి

2

## నిలకడగా సైఫ్ ఆరోగ్యం...

**మొదటిపేజీ తరువాయి..**
బుధవారం రాత్రి 2:30 గంటల ప్రాంతంలో సైఫ్ ఇంట్లోకి చొరబడ్డ ఓ దుండగుడు హీరోపై దాడి చేసిన విషయం తెలిసిందే. అనంతరం దుండగుడు పారిపోగా సైఫ్ కుమారుడు ఇబ్రహీం తన తండ్రిని ఆసుపత్రికి తీసుకెళ్లాడు. రక్తమోడుతున్న తండ్రిని ఎత్తుకుని బయటకు పరుగు పెట్టాడు. సమయానికి కారు లేకపోవడంతో ఆటోలోనే సైఫ్ ను ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం. కాగా, దుండగుడి దాడిలో సైఫ్ కు ఆరుచోట్ల గాయాలయ్యాయని తెలుస్తోంది.

## 7 గంటల పాటు ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ

**మొదటిపేజీ తరువాయి..**
హెచ్ఎండీఏ నుంచి నిధుల బదలాయింపుపైనే ఎక్కువగా ఆయనను ప్రశ్నించారు. నిధుల బదలాయింపులో ఫెమా నిబంధనలను ఎందుకు ఉల్లంఘించారని ప్రశ్నించినట్లు సమాచారం. ఈడీ విచారణ అనంతరం ఆయనను అరెస్ట్ చేస్తారనే ఉత్కంఠ నెలకొన్నప్పటికీ... ఆయనను ఈడీ అధికారులు ఇంటికి పంపిస్తున్నారు. విచారణ పూర్తయిన తర్వాత కొన్ని ఫార్మాలిటీస్ ఉంటాయి. విచారణలో ఇచ్చిన స్టేట్మెంట్లకు సంబంధించి ఆయన సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత కేటీఆర్ ఈడీ కార్యాలయం నుంచి బయటకు వస్తారు. మరోవైపు, కేటీఆర్ రాక కోసం ఈడీ పరిసర ప్రాంతాల్లోకి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకున్నాయి. పోలీసులు కూడా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఈ నెల 18న చంద్రబాబు ఇంటికి వెళుతున్న అమిత్ షా

**మొదటిపేజీ తరువాయి..**
ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువైన నేపథ్యంలో... రాష్ట్రంలో బీజేపీ అగ్రనేతలు, కేంద్ర మంత్రుల పర్యటనలు కొనసాగుతూ ఉన్నాయి. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఏపీలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ క్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏపీకి వస్తున్నారు. ఈ నెల 18న అమిత్ షా ఏపీకి వస్తున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర బీజేపీ అధికారికంగా ప్రకటించింది.తన పర్యటనలో భాగంగా... ఈ నెల 18న (శనివారం) అమిత్ షా ఏపీకి చేరుకుంటారు. ఆ రాత్రి ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయనతో భేటీ అవుతారు. అమిత్ షాకు చంద్రబాబు హైలెవెల్ డిన్నర్ ఇవ్వబోతున్నారు. అనంతరం అమిత్ షా విజయవాడలోని హోటల్లో బస చేస్తారు. గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం కార్యాలయాలను జనవరి 19న ఆయన ప్రారంభిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత చంద్రబాబు దావోస్ పర్యటనకు బయల్దేరుతారు.

## ఢిల్లీలోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు

**మొదటిపేజీ తరువాయి..**
తెలంగాణలో ఇచ్చిన మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ గతంలో హర్యానా, మహారాష్ట్రలలోనూ ఎన్నికలకు వెళ్లి ఓటమి చవి చూసిందని, ఇప్పుడు ఢిల్లీలోనూ ఆ పార్టీకి ఓటమి తప్పదని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ హామీల ప్రచార పోస్టర్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పోస్టర్ విడుదలపై బండి సంజయ్ స్పందించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలే ఆ పార్టీ ఓటమికి టిక్కెట్ అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చిందని, వాటిని అమలు చేయలేదన్నారు. ఆ హామీలను చూపిస్తూ హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలకు వెళ్లి ఓడిపోయారని విమర్శించారు.ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డి ఇచ్చిన ఘనమైన హామీలు తెలంగాణలో ఇచ్చిన హామీల మాదిరిగా విఫలం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ బూటకపు ప్రచారాలు, బూటకపు హామీలతో ఢిల్లీ తప్పుదోవ పట్టదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల రూపంలో మరో ఓటమి ఎదురు చూస్తోందన్నారు.

## హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్‌లో బీదర్ దొంగల ముఠా కాల్పుల కలకలం

**- ఏటీఎంలో చోరీకి పాల్పడ్డ దొంగల ముఠా కోసం హైదరాబాద్ వచ్చిన బీదర్ పోలీసులు**

హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్‌లో కర్ణాటకకు చెందిన బీదర్ దొంగల ముఠా కాల్పులు జరిపింది. ఈ దొంగల ముఠా బీదర్ పోలీసులపై కాల్పులు జరిపింది. ఈ ఘటన అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపింది. బీదర్ దొంగలు వచ్చారని తెలిసి బీదర్ నుంచి పోలీసులు కూడా హైదరాబాద్‌కు వచ్చారు. అఫ్జల్‌గంజ్‌లో పోలీసులను చూసిన దొంగల ముఠా పోలీసుల పైకి కాల్పులు జరిపి తప్పించుకునే ప్రయత్నం చేసింది.ఈ క్రమంలో అక్కడే ఉన్న ట్రావెల్స్ కార్యాలయంలోకి వెళ్లారు. ఆ బీదర్ దొంగల ముఠా ట్రావెల్స్ కార్యాలయం మేనేజర్‌పై కూడా కాల్పులు జరిపింది. వారిని వెంబడించిన బీదర్ పోలీసులు దొంగల ముఠాలోని ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

**ఏం జరిగింది?...**
బీదర్‌లో ఇటీవల పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు. నగరం నడిబొడ్డున శివాజీ చౌక్‌లోని ఓ ఏటీఎం కేంద్రంలో డబ్బులు పెట్టేందుకు వచ్చిన సిబ్బందిపై బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో భద్రతా సిబ్బందిలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరొకరు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఏటీఎం సొమ్మును తీసుకున్న ఆ దుండగులు పారిపోయారు. వారు హైదరాబాద్ వచ్చినట్లు గుర్తించిన బీదర్ పోలీసులు పట్టుకోవడానికి వచ్చారు.

# ఏస్ నెక్స్ట్ జెన్‌కు ఏసీబీ నోటీసులు...

**మొదటిపేజీ తరువాయి..**
ఫార్ములా ఈ-రేస్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రేస్ నిర్వహణలో తొలి ప్రమోటర్ ఏస్ నెక్స్ట్ జెన్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చింది. ఈ నెల 18న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ విచారించింది.2022 అక్టోబర్ 25న జరిగిన తొలి ఒప్పందం ప్రకారం సీజన్ 9, 10, 11, 12 రేస్‌ల నిర్వహణ ఖర్చులను ఏస్ నెక్స్ట్ జెన్ భరించాలి. హైదరాబాద్‌లో 2023 ఫిబ్రవరిలో సీజన్ -9 రేస్ జరిగింది. 2024 ఫిబ్రవరిలో జరగాల్సిన



సీజన్-10 రేస్ కోసం ఫార్ములా ఈ-రేస్ ఆపరేషన్స్ సంస్థకు 2023 మే నెలలో 50 శాతం సొమ్ము అంటే రూ.90 కోట్లు చెల్లించవలసి ఉన్నప్పటికీ ఏస్ నెక్స్ట్ జెన్ ముందుకు రాలేదు. సీజన్-9తోనే తమకు నష్టం వాటిల్లిందంటూ చేతులెత్తేసింది.దీంతో ప్రమోటర్ పాత్రను హెచ్ఎండీఏ పోషించాలని నాటి మంత్రి కేటీఆర్ ఆదేశించారు. దీంతో 2023 అక్టోబర్ నెలలో రూ.45.71 కోట్లను ఎఫ్ఈఓకు హెచ్ఎండీఏ బదిలీ చేసింది. ఈ వ్యవహారమే ఇప్పుడు వివాదానికి కారణమైంది. బాధ్యతల నుంచి తప్పుకున్న ఏస్ నెక్స్ట్ జెన్ మీద ఎలాంటి చర్య తీసుకోకపోవడంపై ఏసీబీ ఆరా తీస్తోంది.

## ఆ 10 మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్

**మొదటిపేజీ తరువాయి..**
గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఆ పిటిషన్‌లో కోరింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి తొమ్మిది నెలలు అవుతున్నప్పటికీ స్పీకర్ ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేదని అందులో పేర్కొన్నారు.కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)ని దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది.ఈ విషయమై హైకోర్టు తీర్పు ఇచ్చి ఆరు నెలలు అవుతున్నప్పటికీ స్పీకర్ ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకు వెళ్లింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని తెలిపింది.ఈ సందర్భంగా గతంలో కేశం మేఘచంద్ర కేసులో ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ ప్రస్తావించింది. ఈ కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరింది. స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘచంద్ర కేసులో ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ ప్రస్తావించింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

## చరిత్ర సృష్టించిన టీడీపీ...

**మొదటిపేజీ తరువాయి..**
తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది. గత ఏడాది అక్టోబర్ 26న టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాజాగా సభ్యత్వాలు తీసుకున్న వారి సంఖ్య ఒక కోటి మార్క్ ను దాటి చరిత్రను తిరగరాసింది. ఇప్పటివరకు 1,00,52,598 మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. 11 నియోజకవర్గాలు లక్ష సభ్యత్వాల మార్కును దాటాయి. 105 నియోజకవర్గాలు 50 వేల సభ్యత్వాల మార్కును దాటాయి. ఈ క్రమంలో, కోటి మంది సభ్యులతో తెలుగుదేశం పార్టీ అతి పెద్ద కుటుంబంగా అవతరించింది. టెక్నాలజీ అనుసంధానంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం సులభమైంది. ప్రజలు స్వయంగా సభ్యత్వ నమోదు చేసుకునే సౌలభ్యం కల్పిస్తూ, వారు ఎక్కువగా వినియోగించే ప్లాట్ ఫామ్స్ తో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీసుకున్న నిర్ణయం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంత పెద్ద సక్సెస్ కావడానికి ప్రధాన కారణం.టెక్నాలజీ వినియోగం ద్వారా... పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో ఎవరు కష్టపడి పనిచేస్తున్నారో పార్టీ అధిష్ఠానానికి స్పష్టంగా తెలుస్తుంది. తద్వారా పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇచ్చేప్పుడు ప్రాధాన్యత లభిస్తుంది. పనిచేసే వారికే ప్రాధాన్యత అని లోకేశ్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని నాయకులు సభ్యత్వ నమోదు కోసం తీవ్రంగా కృషి చేశారు. పార్టీ సభ్యత్వ నమోదులో తాము చేసిన కష్టానికి గుర్తింపు లభిస్తుందని కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నారా లోకేశ్ ఎక్కువ సభ్యత్వాలు చేసిన కార్యకర్తలతో మాట్లాడి అభినందించడం, ప్రోత్సహించడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు చేయాలి

కేంద్రమంత్రి కుమారస్వామితో సీఎం రేవంత్ కాలుష్యాన్ని నియంత్రించాలన్న లక్ష్యంలో భాగంగా హైదరాబాద్ మహానగరంలో వంద శాతం బస్సులను ఎలక్ట్రిక్ మోడల్లోకి మార్చేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో కుమారస్వామిని వారి కార్యాలయంలో కలిసి ఈ విషయంపై చర్చించారు..పీఎం ఈ- డ్రైవ్ (%ాలీ జు-ణతీఱజవ%) పథకం కింద బీసీసీ పద్ధతిలో తెలంగాణకు బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన విషయాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి గుర్తుచేశారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు ఎలక్ట్రిక్ కిట్ అమర్చి రిట్రో ఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చేందుకు అవకాశం ఉన్న విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు. హైదరాబాద్కు కేంద్ర ప్రభుత్వం కేటాయించే 2,800 బస్సులను జీసీసీతో పాటు రిట్రో ఫిట్మెంట్ మోడల్ కింద కేటాయించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మతో సీఎం రేవంత్ భేటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మని మర్యాద. పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై వారితో చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంట రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు పోరిక బలరాం నాయక్, రఘువీర్ రెడ్డితో పాటు పలువురు అధికారులు ఉన్నారు.



## నిజం చెబుతాం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్ జనవరి 16(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిజం చెపుతాం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిజం చెపుతాం దినపత్రిక అనతి కాలంలోనే ప్రజల మన్నలను పొందిందని కొనియాడారు. అనంతరం దినపత్రిక రిపోర్టర్ కూచిమల్ల భగవంత్ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,చౌటుప్పల్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,తాడూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు



## పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదన తగదు..

**-బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్**

మిర్యాలగూడ జనవరి 16 (నిజం చెప్పుతా న్యూస్)హైదరాబాద్, జనవరి 16: రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్ స్పష్టం చేశారు. గురువారం విలేఖరులతో మాట్లాడిన ఆయన, ఇప్పటికే పదవీ విరమణ వయస్సు 58 ఏళ్ల నుంచి 61 సంవత్సరాలకు గత ప్రభుత్వం పెంచిన విషయం గుర్తుచేశారు. మరోసారి పదవీ విరమణ వయస్సు 2 నుంచి 4 సంవత్సరాలు పెంచాలనే ప్రతిపాదనను చేయడం అనుచితమని ఆయన వ్యాఖ్యానించారు.దశరథ్ నాయక్ మాట్లాడుతూ, "ఏ ఉద్యోగి కూడా పదవీ విరమణ వయస్సు పెంపు కోరడం లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇది తగినది కాదు. లక్షలాది మంది నిరుద్యోగులు ఇప్పటికే ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో వయస్సు పెంచడం వారికి అన్యాయం చేస్తుంది," అని అన్నారు.గత ప్రభుత్వ సమయంలో ఈ అంశంలో చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం పునరావృతం చేయరాదని పేర్కొన్నారు. అధికారుల ప్రతిపాదనపై ప్రభుత్వం సమన్వయంతో నిర్ణయం తీసుకుని, ఈ ప్రతిపాదనను తిప్పికొట్టాలని దశరథ్ నాయక్ సూచించారు.ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్లు నాగేశ్వర్ రావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# ఘరానా దొంగతనం కేసు ఛేదన...

## - 6 లక్షల విలువైన 5 మోటార్ సైకిల్స్ స్వాధీనపరిచిన పోలీసులు

మిర్యాలగూడ, జనవరి 16(నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో హనుమాన్ పేట ఫ్లై ఓవర్ వద్ద ఈరోజు ఉదయం వాహన తనిఖీలు చేస్తుండగా నెంబర్ ప్లేట్ లేని బుల్లెట్ మోటార్ సైకిల్ పై వచ్చిన శీలం నాగరాజు ఏ నత్తోడు (22), తండ్రి కృష్ణ, వృత్తి: కాగితాలు ఏరుకోవడం, పాల్వాయి జంక్షన్ గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా నివాసితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుల్లెట్ మోటార్ సైకిల్ ఇంజిన్, ఛాసిస్ నంబర్లను తనిఖీ చేయగా, అది గతంలో మిర్యాలగూడ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి గురైనది అని గుర్తించారు.విచారణలో, శీలం నాగరాజు గత రెండు సంవత్సరాలుగా నర్సరావుపేట, వినుకొండ,



మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయంలో 5 మోటార్ సైకిల్స్ దొంగతనం చేసి, వాటిని మిర్యాలగూడ ఇందిరమ్మ కాలనీ ఫేస్-%×××% లో నివసిస్తున్న మునుకుంట్ల క్రిష్ణ (38), వృత్తి: డీసీఎం డ్రైవర్, తండ్రి రామకోటి వద్ద తక్కువ ధరకు అమ్మినట్లు వెల్లడించాడు.మునుకుంట్ల క్రిష్ణను అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి 4 పల్సర్ 150 మోడల్ మోటార్ సైకిల్స్ (%ఝా-39ఎఖ-7875, ఝా-39జ్గీ-9949, ఝా-39ఖీ%-7676) మరియు బుల్లెట్ మోటార్ సైకిల్ (%ఝా-07ఙ%-7888) ను స్వాధీనపరిచారు. ఈ మోటార్ సైకిల్స్ మొత్తం విలువ రూ.6,00,000/-గా అంచనా వేశారు.ఈ కేసు ఛేదనలో సీఐ పి. నాగార్జున గారి నేతృత్వంలో ఎస్సైలు డి. హరీష్ రెడ్డి, బి. రాంబాబు, ఏఎస్ఐలు పి. వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పి. సిలు, పి. బాలకృష్ణ, కే. కళ్యాణ్, హెచ్‌జి సాయి రెడ్డిలు ఉన్నారు. ఈ విజయాన్ని గుర్తించి మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు గారు సిబ్బందిని అభినందించారు.సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్, మిర్యాలగూడ

## గుజ్జ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సంస్థాన్ నారాయణపురం, జనవరి16,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామం హైస్కూల్లో 2002-2003 పదవ తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.చౌటుప్పల్ లోని తంగేడు వనంలో పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోట కలుసుకొని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తంగేడు వనంలో ఏర్పాటుచేసిన వేదికపై పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు పూర్వ విద్యార్థులు.చదువుకునే సమయంలో గురువులు చెప్పిన మంచి మాటలను ఒక్కొక్కటి నెమరు వేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి గుర్తుండే విధంగా జ్ఞాపికలను అందించారు.ఈ కార్యక్రమం నిర్వహించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న బచ్చన గూడెం క్రికెట్ జట్టు కెప్టెన్ లోగి గౌడ్ సభ్యులు



సంస్థాన్ నారాయణపురం, జనవరి16,(నిజం చెపుతాం) సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో బహుమతి సాధించిన బచ్చన గూడెం క్రికెట్ కెప్టెన్ బొల్లెపల్లి లోగి టీం సభ్యులు దయా హృదయాన్ని చాటుకున్నారు.నెల రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో చనిపోయినటువంటి ఆకారపు లక్ష్మణ్ కుటుంబానికి 10000 పదివేల రూపాయలు నిత్యవసర సరుకుల రూపంలో అందజేశారు.ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టిన జట్టు సభ్యులకు గ్రామ ప్రజలు,అభిమానులు,కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

స్టేట్ బ్యూరో, జనవరి 16, (నిజం న్యూస్).గురువారం జిల్లా కలెక్టర్,అద్వైత్ కుమార్ సింగ్, జిల్లాలోని దంతాలపల్లి, నరసింహాలపేట, చిన్న గూడూరు మండలల్లో విస్తృతంగా పర్యటించారు,దంతాలపల్లి మండలం ఆగపల్లి, గున్నపల్లి గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి సంబంధిత వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు క్యాంప్ లు నిర్వహించాలన్నారు, సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు,జనవరి 26,నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సిద్ధం కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలు కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు జిల్లా



యంత్రాంగం అహర్నిశలు కృషి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జెల్ల పరమేష్ గౌడ్

రాజపేట, జనవరి 16(నిజంచెపుతాం) రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో బుధవారం ఇంజ నవీన్ కి చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో సంబంధించిన వస్తువులన్నీ బుగ్గి పాలు కావపోవడంతో విషయం తెలుసుకున్న, సామాజికవేత్త,జెల్ల ఫౌండేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్ ఆ కుటుంబ సభ్యులకు తనవంతుగా రూ 5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు జెల్ల పరమేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాల సమన్వయసమావేశం

### - వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 16 (నిజం చెపుతాం)అన్ని జిల్లాల కలెక్టర్లతో అధికారులతో సమీక్ష నిర్వహించిన ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వాటి అమలు తీరుపై వారు అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ... ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులలో చిన్న చిన్న పొరపాటులు ఉన్నాయని వాటిని సరి చేసుకునేందుకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని, అప్పట్లో దరఖాస్తు చేసుకొని వారు ఎవరైనా ఉంటే వారికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించేలా చూడాలని ఆయన సూచించారు.

## నిజంచెపుతాం దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన యాదాద్రి ఆలయ ఈవో భాస్కర రావు



యాదగిరిగుట్ట,జనవరి16(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో నిజం చెపుతాం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఈవో భాస్కరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేకంతను చాటుకుంటూ నిజంచెపుతాం దూసుకుపోతుందన్నారు. ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిజంచెపుతాం ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో మీస వెంకటేశం,డొంకెన బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహితను హతమార్చి గొయ్యి తీసి పూడ్చి పెట్టారు...

**- భర్త, అత్త, మామ, ఆడపడుచు పై ఆరోపణలు.**

**- ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన ఘటన.**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన స్థానికులు.**

**- ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, పాతిపెట్టిన చోట తవ్వగా బయటపడిన మృతదేహం.**

స్టేట్ బ్యూరో, జనవరి 16, (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని సిగ్నల్ కాలనీలో ఒక ఇంటి ఆవరణలో వివాహితను అతను మార్చి గొయ్యి తీసి పూడ్చిపెట్టారు. ఈ సంఘటన పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.శవాన్ని పూడ్చిన బొందపై కట్టెల పొయ్యి పెట్టి పిండి వంటలు చేసిన కుటుంబసభ్యులు. భర్త, అత్త, మామ, ఆడపడుచు పై ఆరోపణలు.పోలీసులకు ఫిర్యాదు చేసిన స్థానికులు.



పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పాతిపెట్టిన చోట తవ్వగా, బయటపడిన మృతదేహం. ఇంటికి తాళం వేసి పరారైన మృతురాలి భర్త, అత్త,మామ,ఆడపడుచు.కాటి లక్ష్మి (అత్త), కాటి రాములు(మామ), దుర్గ (ఆడపడుచు) ఆడపడుచు భర్త మహేందర్(ఆడపడుచు భర్త), గోపి(చనిపోయిన మహిళ భర్త) చనిపోయిన మహిళ నాగమణి(35)కి ఇద్దరు కుమారులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జైపాల్ రెడ్డి సమాధి దగ్గర నివాళి అర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 16 (నిజం చెపుతాం)మాజీ కేంద్ర మంత్రి వర్యులు , అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత కీ"శె"సూదిని జైపాల్ రెడ్డి 83 వ, జయంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని జైపాల్ రెడ్డి సమాధి వద్ద ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.




## పుట్టల సైదమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన బుసిరెడ్డి



మిర్యాలగూడ జనవరి 16(నిజం చెపుతాం న్యూస్ ) నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన మృతురాలు పుట్టల సైదమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు, వారి కుటుంబ సభ్యులు పుట్టల శ్యాం సుందర్, సైదులు గార్లను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ సొసైటీ కోఆపరేటివ్ సభ్యులు నాగెండ్ల కృష్ణారెడ్డి, కొప్పు సోమయ్య, సింగం శంకర్, గుండు శ్రీను, తౌడుబోయిన పిచ్చయ్య, బుడిగ వినోద్, శంకర్, కోటేష్, చామల మధుసూదన్ రెడ్డి, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులంతా వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 16 (నిజం చెపుతాం)మృతురాలి కుటుంబానికి 10000/- వేలు ఆర్థిక సహాయం చేసిన, కాంట్రాక్టర్ అంగోత్ పురందాస్ ..వనపర్తి జిల్లా గోపాలపేట మండలం జింకల బీడు తాండ గ్రామానికి చెందిన హన్మంతు గారి నాయనమ్మ (పాతులావత్ పీక్లీ) మరణించడంతో ఈ రోజు కాంట్రాక్టర్,అంగోత్ పురందాస్ , ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి 10000/-పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు..



## ఆలయ పునఃనిర్మాణ స్థలసేకరణకు విరాళం



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 16 తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు మండలం, బిక్కవోలు గ్రామములో స్వయంభు శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారి ఆలయము పునఃనిర్మాణం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిపించుటకు గాను స్థలసేకరణ నిమిత్తం గ్రామస్తులు మరియు స్థానిక శాసనసభ్యులు సహకారముతో ఏర్పాటు చేయబడిన శ్రీ లక్ష్మి గణపతిస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చారిట్రబుల్ ట్రస్ట్ నకు గోకవరం మండలం యూ.కొత్తపల్లి గ్రామస్తులు బోలిశెట్టి సుబ్బారావుఒక సెంటు స్థలమునకు రూ. 1,00,051/- రూపాయలు విరాళముగా శ్రీ స్వామి వారి దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ లు ఎన్ ఎన్.వి ప్రసాద్ మరియు కె.వీర కుమార్ సమక్షంలో చెల్లించి యున్నారని శ్రీ లక్ష్మి గణపతి స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చారిట్రబుల్ ట్రస్ట్ వారు తెలియజేశారు

## సంక్రాంతి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ తల్పునూర్ టీమ్..

రేవల్లి రిపోర్టర్ 16 (నిజం చెపుతాం) రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. విజేతగా తల్పునూర్ టీం నిలిచింది. విజేతకు మొదటి బహుమతి 10,000/- తల్పునూరు క్రికెట్ టీం స్పాన్సర్ చేసింది.టీం కెప్టెన్ అల్తాఫ్ కు అంద జేశారు.



మత్స్య పారిశ్రామిక యువజన సంఘం అధ్యక్షులు పిట్టల ఆంజనేయులు ట్రోపి స్పాన్సర్ చేయడం జరిగింది. రన్నర్ గా రేవల్లి క్రికెట్ టీం నిలిచింది. రెండవ బహుమతి 5000 నగదు నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్ రేవల్లి టీం కెప్టెన్ సుధాకర్ కు అందచేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



పార్వతీపురం, జనవరి 16(నిజం చెపుతాం ప్రతినిధి) : వాహనదార్లు ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని .. ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా మాసొత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా గొడపత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు. జాతీయ రహదారుల సంస్థ (నేషనల్ హైవే అథారిటీ), రహదారుల మంత్రిత్వ శాఖ – రహదారులపై సురక్షిత ప్రయాణం (సడక్ సురక్ష అభియాన్) ప్రచారం – 2025లో భాగంగా ఫిబ్రవరి 15వ తేది వరకు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కార్యక్రమాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా రోడ్డు భద్రతా ప్రచార సామగ్రి, కరపత్రాలు, బ్రోచర్లతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డు భద్రత అవగాహన కోసం వాలంటీర్లను గుర్తించి శిక్షణ ఇవ్వడం, వాహన డ్రైవర్లకు ఆరోగ్య తనిఖీ, కంటి పరీక్షలు నిర్వహించడం, రోడ్డు భద్రత అమలు, రోడ్డు భద్రత అవగాహన కార్యకలాపాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఎన్ హెచ్, ఎస్ హెచ్ లలో బ్లాక్ స్పాట్‌లను సరిదిద్దడానికి వ్యూహాన్ని సిద్ధం చేయడం, శిక్షణ పొందిన వాలంటీర్లు కళాశాల విద్యార్థులతో వాకథాన్ నిర్వహించడం, వివిధ కార్యక్రమాలు ద్వారా రోడ్డు ప్రమాదాలకు గల వివిధ కారణాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, జిల్లా రవాణా అధికారి టి.దుర్గాప్రసాద్ రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శశి కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.సీతారాం, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ లు జి.సత్యనారాయణ, ఎన్.రమేష్ కుమార్, బి.కాశిరాం నాయక్, మెడికల్ ఆఫీసర్ పి.నారాయణరావు, హెూంగార్డులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి రోడ్డు ప్రమాదాలు నివారించండి...

**- జిల్లా కలెక్టర్ వెంకట మురళి**

బాపట్ల (నిజం చెప్పుతాం )రోడ్లపై ప్రమాదాలను తగ్గించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వాహన చోదకులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గురువారం ప్రారంభించారు. ఈ సంద్భంగా, కలెక్టరు కార్యాలయంలో రహదారి భద్రత కి సంబంధించిన ప్రచార బ్యానర్స్ మరియు పోస్టర్స్ ను ఆయన విడుదల చేశారు. రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహింపబడతాయని ఆయన వెల్లడించారు. అనుకోకుండా సంభవించే రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదాల సంఖ్య ను జీరో కు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ఆయన కోరారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి లో రహదారి భద్రత పై అవగాహన పెంచేందుకు గాను రహదారి భద్రతలో అనుబంధ శాఖలు అయిన రవాణా, పోలీస్, రహదారి ఇంజనీరింగ్ మరియు వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వంతో కలసి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె. పరందామ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. విజయమ్మ, డి సి హెచ్ ఎస్ శేషు కుమార్, బాపట్ల డిపో మేనేజర్ బి. శ్రీమన్నారాయణ , రోడ్ సేఫ్టీ ఎన్జీఓ రాజా సాల్మన్ మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# మన గ్యాస్ మనకే దక్కాలని ఫిబ్రవరి 1న సదస్సు..

**- గ్యాస్ వాటా కోసం అందరం ఉద్యమించాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు..**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ భోజనం బ్యూరో( రామరాజు) జనవరి 16 :–...కాకినాడ సముద్ర తీరంలో ఏర్పడిన చమురు గ్యాస్ నిక్షేపలు మన గ్యాస్ మన రాష్ట్రానకే దక్కాలని అప్పుల్లో వున్నా రాష్ట్రం అభివృద్ధి సాధించండానికి గ్యాస్ వాటా కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఏకమై సాధించాలని దీని కోసం ఫిబ్రవరి 1న కాకినాడలో సదస్సు ఏర్పాటు చేస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. గురువారం స్థానిక పిఆర్ భవన్లో పాత్రికేయుల సమావేశము సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కాకినాడకు 30 కిలోమీటర్ల దూరాన సముద్ర గర్భంనుండి 2024 జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమయిందని, క్రష్ణా గోదావరి బేసిన్లో గ్యాస్తోపాటుగా చమురు ఉత్పత్తి విలువ కొన్ని లక్షల కోట్లకు మించి ఉంటుందని అన్నారు. ఆంధ్ర తీరంలోవున్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చబోతున్నాయని మధు అన్నారు. మన తీర ప్రాంతంలో చమురు ఉత్పత్తి ఆంధ్ర ప్రజల ఆర్థికాభివృద్ధికి చాలా కీలకమైనదన్న విషయం అందరకు తెలిసిందేనన్నారు. ప్రపంచంలో ఏప్రాంతంలో నైనా స్థానికంగా లభ్యమయ్యే సహజవనరులను ఉపయోగించుకునే హక్కు ఆప్రాంతానికే వుంటుందనేది సహజ న్యాయ సూత్రమన్నారు. సహజవనరులు ఏ రాష్ట్రంలో వుంటే ఆ రాష్ట్రానికి ఉత్పత్తిలో 50 శాతం కేటాయించాలని12వ ఫైనాన్స్ కమిషన్ కూడా చెప్పిందని మధు అన్నారు. మన అవసరాలు తీర్చకుండానే 1500 కి.మీ. దూరానవున్న గుజరాత్, మహారాష్ట్రకు మన తీరం నుండి గ్యాస్ను అక్రమంగా తరలిస్తూ ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ఆంధ్ర ప్రాంతానికి న్యాయమైన గ్యాస్ కేటాయింపుల కోసం , న్యాయమైన ధర కోసం, న్యాయమైన 50 శాతం లాభం వాటా కోసం వామపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు, మీడియా తీవ్రంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవ తీర్మానాలు చేశాయని అయినా గ్యాస్ కేటాయింపులు, ఆదాయంలో సగం పొందలేకపోయామన్నారు. ఫిబ్రవరి 1న సదస్సును ఉపాధ్యాయలు, విద్యార్థులు, కార్మికులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మధు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సీపీఐ జిల్లా నాయకులు శాఖ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు




# కాకినాడ సిటీ. కాకినాడ ఓం ఫౌండేషన్ ఆధ్వర్యంలో



కాకినాడజిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 16:– ..ఓం ఫౌండేషన్ వాలంటీర్స్ యొక్క సేవలు అదృభతం. ఈరోజు సూర్యనారాయణపురంలో ఒక అనాధ స్త్రీ అకాల మరణం చెందగా ఆవిడ పార్థవ దేహానికి ఓం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మందపాటి ఉదయభాస్కర్ సూచనల మేరకు వాలంటీర్లు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓం ఫౌండేషన్ వ్యవస్థాపకలు మందపాటి ఉదయభాస్కర్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ ద్వారా గత నాలుగు రోజులుగా పండగలు జరుగుతున్న ఎవరికి ఇబ్బంది రాకుండా సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగాలని ఉద్దేశంతో గత నాలుగు రోజులుగా వాలంటీర్లు బ్లడ్ డొనేషన్, ఈ అంతిమ కార్యక్రమాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లోని పాల్గొన మా వాలంటీర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్ అశోక్ స్నేహితులు గోపాల్ మిత్రబృందం పాల్గొనడం జరిగినది వారికి వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు

# ఆర్టీసీ భద్రతా మాసోత్సవాలు ప్రారంభం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో జనవరి16:– ..రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ సంస్థలో జరుగుతున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం గురువారం కాకినాడ డిపోలో జరిగింది. కాకినాడ డిపో మేనేజర్ ఎంయువి మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం హరినాథ్ రెడ్డి హాజరయ్యారు. డిపో మేనేజర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు డ్రైవర్లు బస్సులు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదములను అరికట్టకు కావలసిన నైపుణ్యములను వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిపో అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, పీఆర్వో సిహెచ్ వెంకటరాజు అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు. నెలరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జరుగు కార్యక్రమం షెడ్యూల్ను కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు విడుదల చేశారు. జనవరి– 16 ప్రారంభ వేడుక జనవరి 17–21 బస్సులు కండిషన్ మెరుగుపరుచుట జనవరి 22 –23 ప్రమాద రహిత డ్రైవర్లకు సేఫ్టీ అలవెన్స్ ఇచ్చుట జనవరి– 24 డ్రైవర్స్ డేగా జరుపుకొనుట జనవరి 25–28 రోడ్డు భద్రతపై డ్రైవర్లకు శిక్షణ ఇచ్చుట జనవరి –29 నుండి ఫిబ్రవరి –4 వరకు డ్రైవర్లకు వైద్య పరీక్షలు ఫిబ్రవరి 5–6 ప్రమాదములు చేసిన డ్రైవర్లకు కుటుంబంతోపాటు కౌన్సిలింగ్ ఫిబ్రవరి 7 – 10 రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కలిగించుట ఫిబ్రవరి 11 –12 బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఫిబ్రవరి 13 –14 రోడ్ సేఫ్టీపై ఆడిట్ ఫిబ్రవరి –15 ముగింపు వేడుక, ఉత్తమ డ్రైవర్లకు బహుమతి ప్రధాన ఉత్సవాలు నిర్వహించనున్నారు.



# నగరసంకీర్తనతో గ్రామానికి శోభ





నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 16తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కొవ్వూరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు,భక్తులుతో కలిసి ధనుర్మాస నెలరోజులపాటు నగరసంకీర్తన నిర్వహించారు ప్రతిరోజు తెల్లవారుజామున నడివిధి రామాలయం వద్దనుండి ప్రారంభించి దైవనామస్మరణచేస్తూ రోజుగ్రామంలో కొంత భాగం తిరుగుతూ రోజుకొక దేవాలయం (రామాలయం) వద్ద కొంత సమయం దైవనామసంకీర్తనలు పాడుతూ ఈ నెల రోజుల్లో గ్రామం మొత్తం పూర్తయ్యేలా నగరసంకీర్తన చేశారు. ఈ నగర సంకీర్తన వల్ల గ్రామానికి కొత్త శోభ వచ్చిందని తెల్లవారుజామున దైవనామస్మరణవల్ల గ్రామంలోని దుష్టపీడలు తొలగి గ్రామానికి ఎటువంటి అరిష్టాలు జరగకుండా, గ్రామంలోని ప్రజలు,పశుపక్షాదులు ఆయురారోగ్యములతో సుభిక్షంగా ఉంటారని గ్రామస్తులు ఆనందంవ్యక్తం చేస్తున్నారు. ఈ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల క్రితం తొక్కుమందితో మొదలైన ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం భక్తులు పెరుగుతూ ఈ సంవత్సరం వందమందికి పైగా పాల్గొన్నారని దీనివల్ల గ్రామానికి ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకి ఆయురారోగ్యాలు లభిస్తాయని ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో కొనసాగుతుందని తెలియజేశారు

# సేనానికేనా పొత్తు ధర్మం... నాయకులకు అవసరం లేదా??

**- కాకినాడలో కూటమి పొత్తును పెటాకులు చేస్తున్న సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 16:–...ఒక వైపు రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడి భారీ ప్రభంజనం సృష్టించి దిగ్విజయంగా పరిపాలన సాగిస్తుంటే.. మరోవైపు కాకినాడ సిటీలో మాత్రం పరిస్థితి చాల వింతగా ఉంది. కూటమిలో ప్రధానంగా టిడిపికి, జనసేన కు అస్సలు పొసగడం లేదు. ఇక్కడ ఎన్నికల పొత్తు ధర్మంలో భాగంగా సిట్టింగ్ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు టిడిపి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికలు ముగిశాయి ప్రభుత్వం ఏర్పడ్డాక అసలు సినిమా మొదలు అయింది. లోకల్ గా ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఎమ్మెల్యేకు జనసేన నాయకులు అస్సలు పొత్తు ధర్మమే పాటించట్లేదు. ఇది చాప కింద నీరులా సాగుతూ వస్తుంది. తాజాగా ఇప్పుడు కాకినాడ జనసేన పట్టణ అధ్యక్షుడు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ రూపంలో పొత్తు పెటాకులు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానికంగా జగన్నాధపురం 17వ డివిజన్ లో సుమారు 300 మంది టిడిపి సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు జనసేన పార్టీ కండువాలు కప్పి బలవంతంగా పార్టీలో చేర్చుకున్నారు. ఇదెక్కడి వింత చిత్రం అంటూ నగరంలోని రాజకీయ ప్రముఖులు, కూటమి నాయకులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ వింత పోకడలకు అధిష్టానమే తగిన బుద్ధి చెప్పాలని అందరూ చర్చించుకుంటున్నారు.కాకినాడ సిటీ జగన్నాధపురం 17వ డివిజన్ నందు జనసేన నాయకులు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోట సుదీర్ ను మాత్రమే ఆహ్వానించడం, స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావుని ఆహ్వానించకపోవడం సిటీలో చర్చనీయాంశంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే నివాసం కూడా 17వ డివిజన్ లోనే గమనార్హం.



# ఈ నెల 18 న మెగా రక్తదానంలో పాల్గొనండి. ప్రాణదాతలు కండి

**- మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లారామచంద్రపురం (జనవరి 16.)చల్లా శ్రీనివాస్... జిల్లా ఇంచార్జ్ నిజం చెపుతాం న్యూస్...విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , తెలుగు జాతి ముద్దుబిడ్డ, స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఈనెల 18న ఉదయం 9 గంటలకు రామచంద్రపురం రత్నంపేటలోని లయన్స్ కల్యాణ మండపంలో రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారు.ఈ రక్త దాన శిబిరంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉత్సాహవంతులైన యువకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ప్రాణదాతలు కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ గారు పిలుపునిచ్చారు.



# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పలు క్లినిక్ లను సీజ్ చేసిన అధికారులు



ఇల్లంతకుంట జనవరి 16(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పలు క్లినిక్ లను సీజ్ చేసిన అధికారులు జిల్లా స్థాయిలో ఆదేశాల మేరకు వివిధ హాస్పిటల్ లో తనిఖీలు నిర్వహించారు ఇల్లంతకుంట మండలంలో మూడు హాస్పిటల్ ను సీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తనిఖీలు నిర్వహించారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నాలుగు పథకాలపై జిల్లా కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశాలు..

కోదాడ రూరల్ న్యూస్, జనవరి 16 ( నిజం చెపుతాం ) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన వివరాలు లబ్ధిదారుల జాబితాను ఈనెల 21వ తేదీ నుండి నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26వ తేదీన ప్రారంభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తగు కార్యాచరణపై జిల్లా కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏ విధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని, సాగుయోగ్యంకానిభూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించాలని అన్నారు. సంయుక్త సందర్శనలు నిర్వహించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని సి.ఎస్ తెలిపారు.రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారుల ముసాయిదా జాబితా ను గ్రామాలలో ప్రదర్శించాలనిఅన్నారు. గ్రామీణ ప్రాంతాలలో, గ్రామపంచాయతీల వారిగా, పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారిగా సభలు నిర్వహించాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, లబ్ధిదారుల జాబితా ఎంపిక, డాటా ఎంట్రీ, క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ను ఆదేశించారు.ఇప్పటివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక శ్రద్ధని సి.ఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకై



రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా అమలయ్యేలా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శిడి.ఎస్. చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి యోగ్యము కానీ భూములు గుర్తింపు



కోదాడ రూరల్ న్యూస్ జనవరి 16( నిజం చెపుతాం ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు మన రాష్ట్రంలో ఉన్న రైతులు దృష్టిలో పెట్టుకొని సుదీర్ఘ ఆలోచన చేసి వారికి రైతు భరోసాని అందించుటకు వ్యవసాయానికి యోగ్యము కానీ భూములను గుర్తింపులో భాగంగా సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలంలో కోదాడ మండలం ఎమ్మార్వో వాజిద్ అలీ ఆధ్వర్యంలో ఈరోజు కోదాడ మండల పరిధిలో మరియు తొగర్రాయి గ్రామ పరిధిలో వ్యవసాయానికి యోగ్యము కాని కొన్ని భూములు సర్వే చేయడం అయినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్న రైతులు వారి వ్యవసాయానికి పెట్టుబడి నిమిత్తం రైతు భరోసాను అందించడం గాను ప్రభుత్వం వారు మా పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేకూర్చేలా నిష్పక్షపాతంగా వ్యవసాయానికి యోగ్యము కానీ భూములను నా వంతు కర్తవ్యం గా నా యొక్క క్రింది అధికారుల సమక్షంలో పూర్తిగా సర్వే చేసి రైతులకు అన్యాయం జరగకుండా పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి నివేదిస్తానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్( ఆర్.ఐ) రాజేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ సల్మా మేడం, ఏఓ రజిని మేడం, గ్రామ పంచాయతీ సెక్రెటరీ అవినాష్, బిల్ కలెక్టర్ లింగయ్య, ఏడుకొండలు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సమావేశం

**- దేవులపల్లిశంకరాచారి అధ్యక్షతన నిర్వహించటం జరిగింది .**

**నూతన పాలకవర్గం ఎంపిక కొరకు.**

నేరేడుచర్ల జనవరి ,16( నిజం చెపుతాంన్యూస్):నేరేడుచర్ల మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్లలో విశ్వబ్రాహ్మణ మండల సంఘం కమిటీ సమావేశం నిర్వహించబడింది దేవులపల్లి శంకరాచారి అధ్యక్షతన సమావేశం నిర్ణయించారు . గత కమిటీ పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి అయినందున. మాజీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేవులపల్లి శంకరాచారి ఆధ్వర్యంలో సమావేశం నిర్ణయించడం జరిగింది నూతనంగా విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎంపిక కొరకు సమావేశం జరిగినదిఈ సమావేశంలో నూతన పాలకవర్గం కోసం ఎన్నికల కమిటీ వేయడం జరిగింది ఎన్నికల కమిటీ ఎంపిక చేయబడిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులుసురోజు సీతారాములు, కొత్తూరు వెంకటేశ్వర్లు ,ఆకారపు వెంకటేశ్వర్లు ,తణుకుపాటి జగన్నాథ చారి ,ఉరిమిళ్ళ రామ్మూర్తి ,కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు లంకలపల్లి శంకరాచారి ,ఎన్నికల నిర్వహించే బ ా ద . ్ ృ త ్ ల ం నిర్వహించాలనిఈకమిటీనిఎంపికచేయటంజరిగినది.విశ్వబ్రాహ్మణ సంఘం నేరేడుచర్ల ఉమ్మడి మండలంలో ది .2- 2- 2025 ఆదివారం రోజున నూతన విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎంపిక జరుగుతుందని విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ వారు తెలిపారు అదేరోజు నూతన పాలకవర్గం ఏర్పడి ప్రమాణ స్వీకారం చేయబడుతుందని ఎన్నికల కమిటీనిర్వాహకుల సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య, కార్పెంటర్స్ సరోజు వెంకటేశ్వర్లు ,వజ్రాల లింగాచారి ,సురేందర్, వెంకన్న,స్వర్ణకార సంఘం సభ్యులు ఆకారపు అమృతాచారి, అశోక్ చారి ,దేవులపల్లి యాదయ్య చారి ,ఉరిమిళ్ళ రామ్మూర్తి ,విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు ఉద్దోజపోతులరాచారి, శ్రీనివాస్



చారి ,కరెంటు రామాచారి ,కటిక వెంకన్న, మట్టా చారి, ఉపేంద్ర చారి ,, ,శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజం చెపుతాం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన తన్నీరు మల్లి కార్జునరావు



హుజూర్ నగర్ జనవరి 16 నిజం చెపుతాం న్యూస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 2025 నూతన సంవత్సరనిజం చెపుతాం న్యూస్ క్యాలెండరు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజం చెపుతాం న్యూస్. అక్షరంతో సమాజ సేవ చేస్తున్న నిజం చెపుతాం న్యూస్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక కథనాలతో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నాను. ఈ కార్యక్రమంలో తన్నీరు మల్లికార్జున రావు. జక్కుల మల్లయ్య జక్కుల.సాంబయ్య కోడి ఉపేందర్ యాదవ్ మరియు నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ ప్రతినిధి బండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## శబరిమలలో అయ్యప్ప మాలదారుడు గుండెపోటుతో మృతి



కోదాడ, జనవరి 16 (నిజం చెపుతాం) కోదాడ నుండి ఇరుముడితో శబరిమలై బయలుదేరిన త్రిపురారం గ్రామానికి చెందిన గరిడేపల్లి వీరయ్య అలియాస్ వీరబాబు 40 సంవత్సరాలు స్వామివారి సన్నిధానంలో అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నంశబరిమలై అయ్యప్ప స్వామి వద్ద ఇరుముడి ఇచ్చేందుకు వెళుతూ మార్గమధ్యంలో మృతిచెందారని తెలిపారు. భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధరించి 41 రోజులు పూర్తి చేసుకొని శబరిమలైలో ఇరుముడి తో కొండ ఎక్కే క్రమంలో మంగళవారం మధ్యాహ్నం ఊపిరి ఆడక కుప్పకూలడంతో హుటాహుటిన పక్కనే ఉన్న స్వాములు స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా గుండెపోటుతో మృతి చెందినట్లుగా సమాచారం ప్రకారం బంధువులు తెలిపారు . వీరబాబు (వీరయ్య) మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరయ్య అలియాస్ వీరబాబు మృతదేహం కోసం భార్యా శ్రీలత, పిల్లలు అలేఖ్య, అజయ్ ఎదురుచూస్తూ ఏడుస్తున్న తీరు పలువురుని కంట తడి పెట్టించింది.

## రోడ్డు ప్రమాదంలో కే అరవింద్ మృతి



హుజూర్ నగర్ జనవరి 16 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ ఎస్సై జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణం సుందరయ్య కాలానికి చెందిన కంటూ అరవింద్ 28 సం.రాలు, ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు, తేదీ 15.1.25 రోజున రాత్రి 10.55 గంటల సమయంలో మృతుడు మాధవరాయనిగూడెం గ్రామంలో జరుగుచున్న కబడ్డీ పోటీలు తిలకించడానికి ఏపీ 24 టి సి1781 నెంబర్ గల ఆటో నడుపుకుంటూ వెళ్తుండగా మార్గమధ్యలో పి ఎస్ టి ఆఫీస్ వద్దకు రాగానే ముందు వెళ్తున్న ట్యాంకర్ ను తప్పించబోయి ప్రమాదవశాత్తు రోడ్ డివైడర్ ను గుద్దుకొని తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మరణించినాడని మృతుని తండ్రి కంటు హనుమంతు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**- మున్సిపల్ ఆఫీసు రోడ్డు బెనర్జీ హాస్పిటల్ నందు నిర్వహించబడుతుంది.**

నేరేడుచర్ల జనవరి 16 ( నిజం చెపుతాం న్యూస్):లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో రేపు డాక్టర్ బెనర్జీ హాస్పటల్లో ఉదయం తొమ్మిది గంటలకు జరగబోయే ఉచిత కంటి వైద్య శిబిరం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి అధ్యక్షులు రామస్వామి, జోన్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ అందరూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కావాల్సినవారికి ఉచితంగా కంటికి సంబంధించిన ఆపరేషలు కూడా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్,సీనియర్ క్లబ్ సభ్యులు నాగండ్ల శ్రీధర్ ,చిత్రం విశ్వనాథ్ మూలగుండ్ల వెంకటరెడ్డి రమావత్ పాండు నాయక్ బాదావత్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## సూదిని జైపాల్ రెడ్డి జయంతికి నివాళు లర్పించిన మందముల పరమేశ్వర్ రెడ్డి...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 16 (నిజం చెబుతాంకాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన నాయకుడు,ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా వారికి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేంనరేందర్ రెడ్డి తో కలిసి నెక్లెస్ రోడ్డు లో వారి స్మారకానికి పులు వేసి ఘన నివాళులుఅర్పించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,

## కీసర మండలంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 16( నిజం చెబుతాంమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుంది. అర్బన్ హెల్త్ సెంటర్, బస్తీ దవాఖానాలు, దయగన్స్టిక్ సెంటర్లు, ఆశా వర్కర్ల నిధులు అందిస్తుంది. రాంపల్లిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు 1.5 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ ను ఎంఎల్ఏ మల్లారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. సంవత్సరం అయినా రాష్ట్ర ప్రభుత్వం పనులు ఎక్కడ వేసినవి అక్కడే ఉన్నాయి. అన్నిటినీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు

## రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో కుట్టు మిషన్ లు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 16 (నిజం చెబుతాం)చర్లపల్లి డివిజన్ పరిధిలోని పారిశ్రామిక ఏరియాలో రోటరీ క్లబ్ కంపెనీ లో ప్రముఖ పారిశ్రామిక వేత్త బబ్బురి బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 20 మంది మహిళల కు కుట్టు మిషన్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు.మహిళకు ఎంతగానో ఉపయోగపడుతోంది అని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు

**- ట్రాఫిక్ ఎస్సై మల్లేష్-**

కోదాడ, జనవరి 16 (నిజం చెపుతాం)మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలో హుజూర్నగర్ రోడ్ లో వాహనదారులకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కల్పించి మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు లైసెన్సును రద్దు చేస్తామన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ తాము క్షేమంగా ఉండడంతో పాటు ఎదుటివారు కూడా క్షేమంగా ఉండే విధంగా నడుచుకోవాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సమ్మద్ సిబ్బంది ఉన్నారు.

# క్రికెట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత

మాడ్గుల జనవరి 16 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గత నాలుగు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని టీములకు బహుమతులు ప్రధానోత్సవం చేసినట్టు మాజీ వార్డు సభ్యుడు కట్ట జంగయ్య తెలిపారు.ఈ మేరకు నిర్వహించిన క్రికెట్ లో గెలుపొందిన మొదటి బహుమతి కట్ట చిత్తరంజన్ టీంకు10016 రూపాయలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోదాస్ వెంకటేష్,ద్వితీయ బహుమతి కట్ట అనిల్ టీంకు 7116 రూపాయలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి వెంకట్ రెడ్డి లు సమకూర్చిన రూపాయలను వారి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేసినట్టు కట్ట జంగయ్య చెప్పారు. అదేవిధంగా గ్రౌండ్ నిర్మాణానికి తాజా మాజీ సర్పంచ్ మాలతి కృష్ణారెడ్డి సహకరించగా, బిజెపి నాయకుడు రెడ్డి తిరుపతిరెడ్డి,కళ్ళు దర్శన్ రెడ్డిలు వేర్వేరుగా రెండు టీంలకు క్రీడా దుస్తులు, కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దళపతి గౌడ్ గెలుపొందిన టీం లకు ప్రథమ,ద్వితీయ బహుమతులను సీల్డ్,లిక్కి హరీష్ రెడ్డి బ్యాట్స్,కట్ట జగన్ మాదిగ క్రికెట్ కిట్టు ను, బోదాసు శివ వికెట్స్ అందజేసినట్టు వారు వివరించారు. అదేవిధంగా క్రికెట్ లో పాల్గొని పరాజయం చెందిన 2 టీంలకు 3016 రూపాయల చొప్పున బోదాస్ వెంకటేష్ నగదు బహుమతి అందజేసినట్లు వారు చెప్పారు. వీరితోపాటు గత నాలుగు రోజులుగా నిర్వహించిన క్రికెట్ ప్రాంగణంలో లిక్కి కొండల్ రెడ్డి క్రీడాకారుల సౌకర్యార్థం కొరకు టెంటు,కుర్చీలు సమకూర్చినట్టు వారు తెలిపారు. గ్రామస్తులు క్రీడాకారులను ప్రోత్సహించడానికి పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి సహకరించిన ప్రతి ఒక్కరికి క్రీడాకారుల తరఫున మాజీ వార్డు సభ్యుడు కట్ట జంగయ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో



గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాడ్గులలో ఘనంగా జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

మాడ్గుల జనవరి 16 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు,ఉత్తమ పార్లమెంటరీయన్ అవార్డు గ్రహీత స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి 83వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని ఆయన కాంస్య విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు నిర్వహించిన జన్మదిన వేడుకలలొ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,జైపాల్ రెడ్డి అభిమానులు,పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి ఆయనకు జోహార్లు అర్పించినట్టు వారు వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతు జైపాల్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్విన్ గ్రామానికి చెందిన సూదిని శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య, మీసేవ శివ,గిరి కొత్త పల్లి మాజీ సర్పంచి గోపాల్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెల్ల రమేష్ గౌడ్,సంపత్ కుమార్, పల్లె జంగయ్య గౌడ్, మాడ్గుల మాజీ సర్పంచ్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్,పాత బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, మాడుగుల మండల్ కోఆప్షన్




నెంబర్ మాజీ జ్యోజీ రెడ్డి, మాడ్గుల మాజీ సర్పంచ్ సునీత కొండల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి దేవయ్య గౌడ్, వద్దేపల్లి నవీన్ గౌడ్, బోదాస్ వెంకటయ్య, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్ రెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు సూదిని చంద్రారెడ్డి,కాంగ్రెస్ యువ నాయకుడు శరత్ రెడ్డి, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నేపాక (మిద్దె) రాములు, కాంగ్రెస్ నాయకులు కలకొండ హనుమంత్ రెడ్డి,మాసయ్య, వెంకటయ్య, పల్లె జంగయ్య గౌడ్, మసన విష్ణు



నేత, కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దళపతి గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, హుస్సేన్,కాంగ్రెస్ యువ నాయకుడు డాక్టర్ విజయ్ కుమార్,మాడుల కాంగ్రెస్ అధ్యక్షుడు శీను కురుమ, బావండ్లపల్లి నరసింహ, అన్నే పాక వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు జడల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జనసముద్రం గా మారిన ఊరుకొండ మండల డైనమిక్ లీడర్ ధ్యాప నిఖిల్ రెడ్డి జన్మదినం వేడుక



ఊర్కొండ న్యూస్ 16 (నిజం చెప్పుతాం)నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఈరోజు ఊరుకొండ మండల కేంద్రంలో మాదారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. నిరుపేదలకు అండగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి నేనున్నాను అండగా ఉంటూ భరోసా ఇస్తూ ప్రజల హృదయాలలో నాటుక పోయిన జన హృదయ నేత ధ్యాప నిఖిల్ రెడ్డికి ఘన స్వాగతం పలికి జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేయడం జరిగింది. మండల రిపోర్టర్లు అందరూ కలిసి సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా. రాష్ట్ర. నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# త్వరలో నూతనంగా కాంగ్రెస్ కమిటీలు వేస్తాం..మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్



శేరిలింగంపల్లి, జనవరీ 16 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ లో పాత కాంగ్రెస్ పార్టీ కమిటీలు రద్దు అయిన కారణంగా నూతనంగా పార్టీ కమిటీ లు వేసే పనిలో నిమగ్నం అయ్యిందనీ . కాంగ్రెస్ పార్టీ . పటిష్టతకి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పని చేసే క్రియాశీలక పాత్ర పోషించే వారిని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియామకం చేస్తామని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. నగేష్ నాయక్ పత్రికముఖంగా తెలియజేశారు. రాబోయే బల్దియా ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ సమన్వయం తో పనిచేస్తుందని ఈ సందర్భంగా మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు నగేష్ నాయక్ తెలియ జేశారు.

# రోడ్డు భద్రత మాసోత్సవములు...




గండిపేట్, జనవరి 16 (నిజం చెపుతాం): రోడ్డు భద్రత మాసోత్సవములు భాగంగా లంగర్ హౌస్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారనాదారులకు ఫ్లవర్ గిఫ్ట్ ఇచ్చి హెల్మెట్ పెట్టుకోవాలని ట్రాఫిక్ సిఐ. అంజయ్య సూచించారు. గురువారం పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 60 వద్ద హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులను పట్టుకొని పుష్పం ఇచ్చి హెల్మెట్ తీసుకోవాలని కోరారు. సుమారు 50 మంది ద్విచక్ర వాహనదారులను పట్టుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వెంటనే వాహనదారులు హెల్మెట్ కొని ధరించి ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అంజయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనదారులను కోరారు.

# రేపు మాడ్గులలొ ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



మాడ్గుల జనవరి 16(నిజం చెపుతాం) :ప్రజా నాయకుడు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం మండల కేంద్రమైన మాడ్గుల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి సహకారంతో కాంగ్రెస్ నాయకుల సహకారంతో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరులతో చెప్పారు.ఈ రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేసేందుకు కసిరెడ్డి నారాయణరెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలకు చెందిన నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామాల్లోని యువత అధిక సంఖ్యలో రక్తదానం శిబిరంలో పాల్గొనాలని కోరారు.తమ అభిమాన నాయకుని జన్మదినం వేల రక్తదానం చేసి ఆపదలో ఉన్న పదిమందికి సహాయం చేయడానికి ఇది ఒక మంచి అవకాశం అని దీన్ని ప్రతి ఒక్క కార్యకర్త ఛాలెంజ్గా తీసుకొని విజయవంతం చేయాలని తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి,విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి, సూదిని శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్,తాజా మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు,ప్యాక్స్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్,ఏ ఎం సి డైరెక్టర్లు పల్లె జంగయ్య గౌడ్, జెల్ల రమేష్ గౌడ్, సంపత్ కుమార్ తదితరులు కోరారు

# బండపల్లి భవాని శంకర్ నీరు డ్రైనేజీ సమస్యలపై చర్చించడానికి హరీష్ శంకర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

జూబ్లీహిల్స్ జనవరి 16(నిజం చెపుతాం న్యూస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లో నీటి కొరత డ్రైనేజీ సమస్యలపై చర్చించడానికి సమావేశం జరిగింది ఈ కార్యక్రమం బండ పల్లి భవానీ శంకర్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా మరియు మురుగునీటి బోర్డు జనరల్ మేనేజర్ హరీష్ శంకర్ల హృదయపూర్వక స్వాగతం సన్మానంతో ప్రారంభమైంది రహమత్ నగర్ డివిజన్లోని వివిధ బస్తీలను ప్రభావితం చేసే దీర్ఘకాల నీరు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడంపై సమావేశం దృష్టి సారించింది. ఈ సమస్యలను తగ్గించడానికి పరిష్కారాలు వ్యూహాలను గుర్తించడం ఈ చర్చ లక్ష్యం ప్రముఖంగా హాజరైన వారిలో కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గ్యారా నాగరాజు డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎండీ జాఫర్ హుస్సేన్ సబన్న శ్రావణ్ వంటి ఇతర ముఖ్య వ్యక్తులు ఉన్నారు ఈ వ్యక్తులు



కమిటీ సమిష్టి కృషి సమాజంలో సానుకూల మార్పులను తీసుకువస్తుందని భావిస్తున్నారు ప్రజల ఆందోళనలను పరిష్కరించడానికి రహమత్ నగర్ డివిజన్కు మెరుగైన భవిష్యత్తు కోసం పనిచేయడానికి కమిటీ నిబద్ధతను ఈ సమావేశం ప్రదర్శిస్తుంది.

# ఆపదలో ఉన్న బాల్య మిత్రునికి అండగా నిలిచిన స్నేహితులు



మాడ్గుల జనవరి 16 (నిజం చెపుతాం): మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లెటి శివ అనారోగ్యంతో గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 - 10 బ్యాచ్ స్నేహితులందరు కలసి తమ తోటి మిత్రుడికి మెరుగైన చికిత్స అందించటానికి తమ వంతు సహాయముగా సమకూర్చిన 62 వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసారు.ఈ మేరకు మెరుగైన వైద్యానికి కష్ట సమయములో ఆర్థికంగా అండగా నిలిచిన 2009 -10 బ్యాచ్ మిత్రులకి పేరు పేరునా పల్లెటి శివ కుటుంబ సబ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కలకొండలో ప్రతిబ కనబరిచిన క్రికెట్ టీంలకు బహుమతి ప్రధానోత్సవం

**- చింతపల్లి వెంకటయ్య గౌడ్..**

మాడ్గుల జనవరి 16 (నిజం చెపుతాం): గ్రామాలలో ఉన్న క్రీడాకారులను వెలికి తీయడంలో పార్టీలకతీతంగా నాయకులు గ్రామస్థాయి క్రీడా కారులను ప్రోత్సహించడంలో మీవంతు సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించాలని చింతపల్లి వెంకటయ్య గౌడ్ కోరారు.మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గత నాలుగు రోజులుగా చింతపల్లి జనని జ్ఞాపకార్థంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లొ విజయం సాధించిన శనిగల గుట్ట తండాకు చెందిన టీంకు ప్రథమ బహుమతి 11 వేల 116,ద్వితీయ బహుమతి మర్రిబండ తండాకు చెందిన టీంకు 8516 నగదు బహుమతులను అందజేసినట్లు చింతపల్లి వెంకట గౌడ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో




మాజీ సర్పంచ్ జైపాల్ నాయక్, నాయిని సత్యనారాయణ, మహివెల్లి, రంజి నాయక్, లక్ష్మణ్ నాయక్, నాగిళ్ల కొండల్, దేవేందర్ నాయక్, చింతపల్లి మల్లేష్, బూరెల సుమన్, చింతపల్లి శ్రీను, బిక్షపతి నాయక్, వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

# వాహన దారులకు రోడ్డు భద్రత పై అవగాహన

**- మోటార్ వాహనాల అధికారి సంఘం వెంకట పుల్లయ్య.**




భద్రాచలం జనవరి 16 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకుపక్కాగాపాటించవలసిన అంశాలు.మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందు రోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంల లో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యత యూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అవసరంలో ఉన్న నివాసితులకు మద్దతు ఇస్తుంది

జూబ్లీహిల్స్ జనవరి 16(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్లోని రాజీవ్ గాంధీ నగర్ నివాసి అయిన కలిగిరి ఆనంద్ హృదయపూర్వక సంజ్ఞలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రు 60,000 చెక్కును అందుకున్నారు ఈ చెక్కును కార్పొరేటర్ సిఎన్ రెడ్డి తన కార్యాలయంలో అందజేశారు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) బాధలో ఉన్నవారిని అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని కార్పొరేటర్ సిఎన్ రెడ్డి అన్నారు ఈ ఆర్థిక సహాయం కలిగిరి ఆనంద్ అతని కుటుంబానికి నిస్సందేహంగా ఉపశమనం కలిగిస్తుంది వైద్య అత్యవసర పరిస్థితులు లేదా ఇతర సంక్షోభాల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక మంది వ్యక్తులకు సిఎంఆర్ఎఫ్ ఆశాకిరణంగా ఉంది అవసరమైన సమయాల్లో తన పౌరులకు మద్దతు ఇవ్వడంలో ప్రభుత్వం యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది అని రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి అన్నారు

# మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు ఇవ్వాలి


**- ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

బోనకల్: జనవరి 16. నిజం చెపుతాం:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు నిర్ణయం చేసి కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,బోనకల్ మండల కార్యదర్శి తూళ్లూరు రమేష్ డిమాండ్ చేశారు.బోనకల్ మండలం లక్ష్మీపురం లో తెలంగాణ రైతు సంఘం బృందం మిర్చి తోటలను పరిశీలించిన అనంతరం బొంతు రాంబాబు , తూళ్లూరు రమేష్ మాట్లాడుతూ ధరల స్థిరీకరణ పథకం ద్వారా రాష్ట్రంలో పండించిన మిర్చి జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సమాఖ్య( నాఫెడ్) ద్వారా కొనుగోలు చేయాలని దేశవ్యాప్తంగా గత రెండు వరస సీజన్లో మిర్చి క్వింటాళ్ల కు ఇరవై మూడు వేల నుంచి 13,14 వేల రూపాయలు ధర పడిపోయి మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు, ఖమ్మం జిల్లాలో లక్షల క్వింటాళ్ల మిర్చి కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వ ఉంది అని అన్నారు,గత సంవత్సరం ఎకరం విస్తీర్ణంలో మిర్చి సాగు చేసి ఇరవై క్వింటాళ్ల దిగుబడి సాధించిన రైతు ధర తగ్గుదల వల్ల సుమారు ఒక లక్ష ఏబై వేల రూపాయలు నష్టం వాటిల్లింది అని అన్నారు, మూడు ఎకరాల సాగు ఉంటే ఐదు లక్షల రూపాయలు పైన నష్టం వాటిల్లింది అని మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు ధర స్థిరీకరణ చేయాల్సిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పైన ఉంది అన్నారు, ఇప్పటికే వైరస్ వల్ల మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని, అధిక పెట్టుబడులు పెట్టి ఆరకోర దిగుబడులు సాధించిన ధరలు లేకుండా పోవడం తో రైతులు తీవ్ర మనోవేదన గురి అవుతున్నారు అని అన్నారు, నాఫెడ్ ద్వారా సేకరణకు నోడల్ ఏజెన్సీగా మార్క్‌ఫెడ్ నియామకం చేసి కొనుగోళ్లు ప్రారంభంచేసి మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు అందుకు అవసరమైన చొరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తిసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు కొమ్మినేని నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు గూడూరి ఉమా, మాజీ ఎంపిటిసి పత్తి రాధా కృష్ణ , రైతు సంఘం నాయకులు గూడూరి వెంకట నర్సయ్య, గుగులోత్ నరేష్, రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు



# రాపత్తు ఉత్సవాలకు హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం జనవరి 16 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దక్షిణఅయోధ్యగాపేరుగాంచిన ప్రముఖపుణ్యక్షేత్రమైన భద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధాన సమీపంలో నెలకొన్న కరకట్ట పరిధిలో జరుగుతున్న ముక్కోటి ఏకాదశి, తెప్పోత్సవ వేడుకల ముగింపనంతరం జరిగే రాపత్తు ఉత్సవాలకు ఆలయ కమిటీ వారి ఆహ్వానముమేరకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి,వేదపండితుల ఆశీర్వాదములు పొందుకున్న భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజాసేవకులుతెల్లం వెంకటరావు,ఈ ఉత్సవ కార్యక్రమంలోఆలయ సంబధిత అధికారులు,కమిటీప్రతినిధులు,రాములవారి సేవకులు,భక్తులు, స్థానిక పండితులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు ఆర్థిక సాయం...

**- రాజకీయాలు, దాతృత్వాలతో ప్రజలకు అండగా**

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్**

పాలేరు జనవరి 16 నిజం చెపుతాం న్యూస్,,ఖమ్మం రూరల్ మండలం,వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ తన దాతృత్వ హృదయాన్ని మరోసారి చాటుకున్నాడు. తను చేస్తున్న సేవలను సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రఘునాధపాలెం మండలం, రాములు తండకు చెందిన ఓ నిరుపేద గిరిజన కుటుంబం తమ పిల్లల విద్యకు సహాయం చేయాలని స్వయంగా కలిసి ఈనెల 12న కోరారు. ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం గురువారం రోజున వారి ఇంటి వద్దకు వెళ్లి రూ.30 వేలు సహాయం చేసి తన దాతృత్వ హృదయాన్ని చాటుకున్నాడు. కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీలో ఎంటెక్ ఫైనల్ ఇయర్ చదువుకుంటున్న వారి పెద్ద కుమార్తె సుప్రియ, డిగ్రీ పూర్తి చేసి యూనివర్సిటీలో క్యాట్ కోచింగ్ తీసుకుంటున్న రెండో కుమార్తె ప్రియ, ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూర్ లో బీకాం హానర్స్ సెకండ్ ఇయర్ చదువుతున్న కుమారుడు ఈశ్వర్ కు రూ.10 వేలు చొప్పున ఒక్కొక్కరికి ఇచ్చాడు. తాము కోరిన సహాయం మేరకు ఆర్థిక సాయం చేసిన సురేష్ నాయక్ కు ఆ గిరిజన కుటుంబం, తండవాసులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సురేష్ నాయక్ చేస్తున్న సేవలను కాంగ్రెస్ నాయకులు సైతం అభినందించారు. ఓ పక్క రాజకీయాల్లో తన సేవలను అందిస్తూనే మానవతా దృక్పథంతో దాతృత్వాలు చేస్తుండడం పై పలువురు మానవతావాదులు శభాష్ సురేష్ అంటూ కొని యాడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, రఘున్నాథపాలెం మండల అధ్యక్షులు బాలాజీ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడ మోతిలాల్ నాయక్ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ కోటేష్ నాయక్,రఘున్నాధపాలెం మండల నాయకులు చంద్రం రిటైర్డ్ ఏఎస్ఐ, బోడ తావుర్య నాయక్ రిటైర్డ్ ఏఎస్ఐ, బానోతు తావూరియా నాయక్, బోడ లక్పతి, మల్లెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండి వెంకన్న,రఘునాథపాలెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నయ్య నాయక్,కళ్లెం శేష్ రెడ్డి, వెంకట్,సత్తార్ మరియు రాములు తండా గ్రామ అధ్యక్షులు భానోత్ వెంకట్రాం నాయక్ పాల్గొన్నారు



# పూటకో కేసు రోజుకొక్క బి ఆర్ ఎస్ కార్యకర్త నాయకులు అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన

**- కాకరవాయి గ్రామస్తులు**



తిరుమలాయపాలెం జనవరి 16 నిజం చెప్పుతం న్యూస్,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో మొన్న కౌశిక్ రెడ్డి ఈరోజు ఈడి కి కేటీఆర్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి పాలకులు వ్యవసాయం దండగ అంటే అదే వ్యవసాయాన్ని పండగల కేసీఆర్ మార్చారన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత13 నెలల్లో చేతగాని పాలన కొనసాగిస్తున్నదని విమర్శించారు.6 గ్యారంటీలో ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా అమలుకాలేదన్నారు.ఈ ఫార్ములా కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలాగా బయటకు వస్తారన్నారు.చొప్పదండి కాకరవాయి బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు ఒక చిల్లరగాడని. ప్రజల కాళ్ళు మొక్కి సచ్చిపోతానంటే చొప్పదండి ప్రజలు ఒక అవకాశం ఇచ్చారని.. ఐతే ప్రజల సంక్షేమం మరచి భూధంధాలు, కమిషన్లకు ఎగబడ్డాడని విమర్శించారు.అసెంబ్లీకి పోయి నిద్రపోయే దద్దమ్మ ఉన్నారుకాంగ్రెస్ నాయకులు ప్రజల పక్షాన నిలబడుతున్న హరీష్ రావును కేటిఆర్ ను విమర్శించే స్థాయి నీకుందా అని ప్రశ్నించారు.పాలేరు నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపించుగానీ. మండిపడ్డారు,అక్రమాలకు పాల్పడుతున్న నాయకులను అధికారులను ప్రశ్నించే వారిపై నిందలు మోపుతున్న వెనకడుగు వేయని, బి ఆర్ ఎస్ నాయకులు,

# నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ సభ్యురాలి లొంగుబాటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జనవరి 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం నిషేదిత సీపిఐ మావోయిస్ట్ పార్టీ కేర్లపాల్ (ధర్భా డివిజినల్ కమిటీ, చత్తీస్గఢ్) ఏరియా కమిటీ సభ్యురాలయిన కలుము పాయికి %ణ/శీ%. మడా, 28 సంవత్సరాలు పాల్యా గ్రామం, పుల్బగాడె , పిఎస్ లిమిట్స్ సుక్మా జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగింది.కలుము పాయికి 2009వ సంవత్సరంలో కేర్లపాల్ ఏరియా కమిటీలోని ములేర్ ఆర్ పి సి నందు మిలిషియా సభ్యురాలిగా నిషేదిత సీపీఐ మావోయిస్ట్ పార్టీలో చేరి,2012 సంవత్సరంలో కేర్లపాల్ ఏరియా కమిటీ సభ్యుడు, ఎల్ ఓ ఎస్ కమాండర్ అయిన రమేష్ ఆధ్వర్యంలో ధళసభ్యురాలిగా పదోన్నతి పొంది 2015 జూన్ నెల వరకు సింగిల్ షాట్ రీఫిల్ తో అక్కడ పనిచేసింది. అనంతరం కేర్లపాల్ ఎల్ ఓ ఎస్ డిప్యూటీ కమాండర్ గా 2017 వరకు పనిచేసారు. అనంతరం కేర్లపాల్ ఎల్ ఓ ఎస్ జన్ మిలీషియా కమాండర్ గా పనిచేసారు. అనంతరం 2020 లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది మిలీషియా కమాండర్ ఎన్నికయ్యారు. కలుము పాయికి జూన్ 2021లో కేర్లపాల్ ఏరియా కమిటీ సభ్యుడైన మడవి భీమా మోహన్ ను డివిజినల్ కమిటీ సభ్యుడైన జగ్గూ ఆద్వర్యంలో గొంగే అటవీ ప్రాంతంలో వివాహం చేసుకోవడమైనది. అగ్రనాయకుల ఆదేశాల మేరకు పలు విధ్వంసకర ఘటనలలో పాల్గొనడం జరిగింది. ఈమెపై 04 లక్షల రూపాయల రివార్డ్ కలదు.గత కొన్ని రోజులుగా మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరుగుతున్న ఎదురుకాల్పుల ఘటనలు మరియు తాను పనిచేసే ప్రాంతంలో కొత్తగా పోలీస్ క్యాంపుల ఏర్పాటు చేయడంతో పాటు తన ఆరోగ్యం సహకరించకపోవడం, తమ స్వార్ధ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమపై చూపుతున్న వివక్షను గ్రహించి మావోయిస్ట్ పార్టీని వీడి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. అదేవిధంగా గత కొంతకాలంగా లొంగిపోయిన మావోయిస్టు పార్టీ నాయకులు మరియు సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం తరపున జిల్లా పోలీసులు కల్పిస్తున్న సౌకర్యాలకు కూడా ఆకర్షితురాలయ్యి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితం గడపాలని నిశ్చయించుకొని లొంగిపోవడం జరిగింది.లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, స్వయంగా గానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయే దళసభ్యులకు జీవనోపాధి,పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది.



# ఆదివాసిల బృందం ఆధ్వర్యంలో..సి ఐ రాజు వర్మ కు ఘన సన్మానం



చర్ల జనవరి 16 (నిజం న్యూస్) ఆదివాసీల బృందం ఆధ్వర్యంలో సీఐ రాజు వర్మకు గురువారం పోలీస్ స్టేషన్లో ఘనంగా శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్య నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి నూతన డైరీ అందజేశారు సాలువాను సత్కరించి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆదివాసిల సమస్యలపై చర్చించారు ఈ కార్యక్రమంలో ఇర్పా ప్రకాష్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ జేఏసీ జీఎస్ పి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వర ప్రసాద్ బీరబోయిన శేఖర్ బీ రబోయిన శంకర్ మడకం రామ్ సీనియర్ ఆదివాసి నాయకులు తోలే మల్లయ్య పదం బాబు ఈర్ప అరుణ్ పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ (డి) పాదయాత్ర తాత్కాలికంగా వాయిదా

**- టిఆర్ఎస్ (డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

భద్రాచలం జనవరి 16 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు గందరగోళంగా ఉన్న ఈ పరిస్థితులలో పాదయాత్రను వాయిదా వేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.తెలంగాణ వచ్చిన తర్వాత మన నీళ్లు మన నిధులు మన నియామకాల కోసం పోరాటం చేయకపోగా వ్యక్తిగత స్వార్థాల కోసం జరుగుతున్న పోరాటంగా ప్రస్తుత పరిస్థితులు తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ వస్తే తెలంగాణ ఉద్యమ రైతాంగం, తెలంగాణఉద్యమకారులు, మహిళలు, నిరుద్యోగులు, ఎదురు చూసిన తెలంగాణలో కక్షలు కార్పన్యాలతో అందరిని మరిచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారుప్రస్తుత పరిస్థితిలో తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే పాదయాత్రను వాయిదా వేయడమే మంచిదని నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలియజేశారు తెలంగాణ వస్తే లక్ష ఉద్యోగాలు వస్తాయని, ప్రతి జిల్లా హైదరాబాదు వలె అభివృద్ధి చెందుతుందని, మన నీళ్లు మన నిధులు మన నియామకాలకు కొదవ ఉండదని ఆశపడ్డ తెలంగాణ మూడున్నర కోట్ల ప్రజలకగాని,ఉద్యమకారులకు గాని, నిరుద్యోగులకు గాని మింగుడు పడని కరక్కాయ వలె ప్రస్తుత పరిస్థితులు తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేయడంలో పాలకులు అభివృద్ధిని సాధించారు. ఉన్న కట్టడాలను కూలగొట్టిన వారు కొంతమంది, డబ్బును వృధా చేసిన వారు కొంతమంది, డబ్బులు లేక పరిపాలన ఏ విధంగా చేయాలో అర్థం కాని పరిస్థితికి తెలంగాణ రావడం మింగుడు పడడం లేదు తెలంగాణ మేధావులతో,ఉద్యమ కారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి ముందుకు పోతాం. పాదయాత్రలో పొందుపరచవలసిన విషయాలను, పాదయాత్రలో ప్రజలకు తెలియజేయవలసిన విషయాలను క్షుణ్ణంగా తెలియజేస్తూ రూట్ మ్యాప్ లో సవరణలు చేసి గ్రామీణ రైతాంగంతో, గ్రామీణ ప్రజలతో పాటు, నిరుద్యోగులతో, తెలంగాణ ఉద్యమకారులతో, పట్టణ ప్రాంతాలు పూర్తిస్థాయిలో కలిపే విధంగా రూట్ మ్యాప్ లో సవరణలు చేస్తూ తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు. మరలా పాదయాత్రను ఎప్పుడు ప్రారంభిస్తాము అనే వివరాలు ప్రెస్ మీట్ పెట్టి తెలియజేస్తామని చెప్పారు.



# అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదేం వీరయ్య ని కలిసిన అల్లాడి నరసింహారావు




జనవరి 16 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పోదేం వీరయ్యని భద్రాచలం పట్టణ పరిధిలోని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఈ సందర్భంగా పోదేం వీరయ్య జూలూరుపాడు మండలంలోని రాజకీయ పరిణామాలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,మండల ఉపాధ్యక్షులు లకావత్ లచ్చు నాయక్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ,మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్,కోర్రా రవిచందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీమా చెక్కు రెండు లక్షల రూపాయల బాండు అందజేత

**- మేనేజర్ షేక్ మున్నా**

తిరుమలాయపాలెం జనవరి 16 నిజం చెపుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండల పరిధిలోని రఘునాధపాలెం గ్రామానికి చెందిన అంగడి నాగమణికి రెండు లక్షల రూపాయల బాండును అందజేశారు వివరాల్లోకి వెళితే అంగడి నాగమణి గ్రామీణ బ్యాంకులో గత సంవత్సరం ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం క్రింద 436 రూపాయలు ఇన్సూరెన్స్ చేయగా ఆమె కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది ఆమె ఇన్సూరెన్స్ కు సంబంధించిన రెండు లక్షల రూపాయలను కుమారుడు అంగడి కార్తీక్ కు బ్యాంకు సిబ్బందితో కలిసి బాండును అందజేశారు తెలంగాణ గ్రామీణ బ్యాంకు లోని ఖాతాదారులందరూ ఇన్సూరెన్స్ లు చేయించు కుంటే కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని గ్రామీణ బ్యాంక్ మేనేజర్ షేక్ మున్నా అన్నారు ఈ కార్యక్రమంలో (సిసి) దేవ సుందరం కామల్ల లలిత (వివోఏ) కొప్పెర రాంబాబు, కలకొండ ధనరాజు, పాల్గొన్నారు

